5

# దేవుడు మాట్లాడినప్పుడు

## (యోబు 38:1-42:6)

మహా గొప్ప కానియన్‌ను తొలిసారిగా చూచినప్పుడు, నేను ఎంతగానో అబ్బురపడ్డాను. [Canyon కానియన్ అంటే నీటి ప్రవాహంచే భూమి కొట్టుకొని పోగా ఏర్పడిన మహా గొప్ప లోయ]. ఆ లోయ యొక్క అంచుమీద నిలిచి, సూర్యాస్తమయాన్ని గూర్చి నేనే ఊహించి, "How Great Thou Art" అనే పాట పాడాను. అంతకుముందు ఎన్నడూ చూడనంత దేవుని మహా శక్తి విస్తిరతను అక్కడ చూచాను. వెంటనే కుతూహలం, రేకెత్తింది. దానిని గూర్చి నేను ఎక్కువగా తెలిసికొనగోరాను. దాని పరిశోధించగోరి దాని గూర్చి విస్తారంగా చదువగోరాను. ఆ స్థలాన్ని సందర్శించిన లక్షలాది జనులవలెనే నా రియాక్షన్ ఉంది. భూగర్భ శాస్త్రవేతలు తమ జీవితాలను అక్కడ గడిపారు, ఆ మహా గొప్ప కానియన్ ఉనికిని వివరించడానికి జరిగించిన పరిశోధనలో కొందరు తమ వస్తువులను సహా కోల్పోయారు. కొన్ని వాస్తవాలు దాన్ని గూర్చి నేర్చుకొనడం జరిగింది. కొన్ని జవాబులైతే కొద్దిపాటి ఊహలుగానే మిగిలిపోయాయి. "ఆ మహా గొప్ప కానియన్ను చేసినదేది?" అని దేవునియందు విశ్వసించినవారు అడుగరు. దాన్ని చేసిందెవరో వారికి తెలుసు. దేవుడు దాన్ని ఎలా చేసాడాయని పరిశీలించవచ్చు. అయితే దానిని ఆయనే చేయించాడనడానిని ఎవరూ సందేహించనవసరముండదు.

ఆఫ్రికాలోని జింబాబ్వేయందున్న విక్టోరియా జలపాతాన్ని నేను తొలిగా చూచి నప్పుడు, నాకు ఆలాటి అనుభూతియే కలిగింది. 350 అడుగుల ఎత్తునుండి లక్షలాది గాలన్ల నీరు పొర్లుతూ క్రిందనున్న "మరుగుతున్న కుండ"లో పడుతున్నట్టు అస్వాధినమైన శక్తి కూడ ఆలాటి ఆశ్చర్యాన్నే కలిగించింది. యోబు గ్రంథం చివరి భాగానికి వస్తుండగా, భక్తిపూర్వకమైన ఆలాటి భావనయే కలుగుతుంది. సుడిగాలిలో దేవుని స్వరము చివరి అయిదు అధ్యాయాలలో దేవునితో మాట్లాడడం వింటాం. తనకు బదులు చెప్పుమని యోబు దేవుని అడిగాడు గదా, దానికి దేవుడు ప్రశ్నలనే జవాబుగా యిచ్చాడు. ఎనభై కంటె ఎక్కువ ప్రశ్నలను దేవుడు యోబును అడిగాడు. యోబుకు బదులు చెప్పడానికి చేతైనా, చెప్పలేనంత త్వరితంగా దేవుడు యోబుని ప్రశ్నించాడు.

### యోబు ఎదురు ప్రశ్నించబడ్డాడు (38-41)

"పౌరుషము తెచ్చుకొని నీ నడుము బిగించుకొనుము నేను నీకు ప్రశ్న వేయుదును నీవు దానిని నాకు తెలియజెప్పుము" అని దేవుడు యోబునడిగాడు (38:3). మన

చుట్టునున్న లోకంలో కన్పించే సంగతులను గూర్చియే ఆయన ప్రశ్నించాడు, అయినను అవి మన గ్రహింపుకు అతీతంగానే ఉన్నాయి. దీనియంతటిలో దేవుడు ఒక ముఖ్యమైన విషయాన్ని సూచిస్తున్నాడు: మనచుట్టునున్న లోకంలో జరుగుతున్న సంగతులనే మనం సంపూర్ణంగా గ్రహించలేనప్పుడు, ఆత్మసంబంధమైన పరిధిలో దేవుడు చేస్తున్న కార్యాలను మనం ఎలా గ్రహించగలం? "దేవుని ప్రశ్నించగల నరుడెవడు?" అనే దానిచుట్టే దేవుని ప్రశ్నలన్నియు ఉద్దేశింపబడ్డాయి.

"నేను భూమికి పునాదులు వేసినప్పుడు నీవెక్కడనుంటివి?" అని దేవుడు యోబును అడిగాడు (38:4). ఎవరు సంకల్పించి భూమిని ఏర్పాటుచేశాడు? తన క్రమములో అది సంచరించునట్లు దాని జాడను ఏర్పరచినవాడెవడు? దాని సొంత యిరుసులపై అది తిరుగునట్లు నియమించినవాడెవడు? విశ్వంయొక్క నిర్మాణంలో గడియారపు పనివంటి ఖచ్చితమైన పనితనం జ్ఞానియైన నిర్మాతకు నిరూపణగా ఉంది. అచ్చు యంత్రంలో ధ్వనితో జరిగిన ప్రేలుడుకు ఫలితంగా గొప్ప నిఘంటువు ఎలా తయారు కాలేదో ఈ భూమిగాని లేక మహా అంతానికి తటాలున జరిగిన విపత్తువలన జరుగనేరదు అనేది నిజం. వీటన్నిటి వెనుక జ్ఞానియైన నిర్మాణకుడు అవసరం.

మేఘములకును, సముద్రాలకును నిర్మాతగా దేవుడు తన్నుతానే యోబుకు ప్రకటించుకున్నాడు (38:9). ఆయన రాత్రిని, పగటిని చేసినవాడు. ఆయన సముద్రాలకు హద్దులను ఏర్పరచినవాడు. "నీవు ఇంతవరకేగాని మరి దగ్గరకు రాకూడదని ఇక్కడనే నీ తరంగముల పొంగు అణపబడుననియు" చెప్పినవాడు ఆయనే (38:11). "నీ వెప్పుడైనా ఉదయమును కలుగజేసితివా? అరుణోదయమునకు దాని స్థలమును తెలిపితివా?" (38:12); "సముద్రపు ఊటలలోనికి నీవు చొచ్చితివా? మహా సముద్రము అడుగున నీవు సంచరించితివా?" అని ఆయన యోబును అడిగారు (38:16).

"నీవు మహిమ యొక్క నిధులలోనికి చొచ్చితివా?" (38:22); "మంచు గడ్డ యెవని గర్భములోనుండి వచ్చును?" (38:29, 30); "నీవు వర్షమును, మెరుపును, లేక ఉరుమును పుట్టించగలవా?" అన్నట్టు ఆయన యింకను యోబును ప్రశ్నించాడు (38:26, 34-38). తన చర్యలను ఉదహరించడానికి యోబును దేవుడు సముద్ర గర్భంలోనుండి వెలుపటి విశాలమునకు తెచ్చాడు. ఈ భౌతికమైన సృష్టి కార్యాలు ఎలాగు కలిగి, పని చేస్తున్నాయో ఎరుగలేని యోబుకు తనకు సంభవించింది ఎలా సంభవించిందో తనకేమి తెలుసు? యోబుకు సంభవించింది ఆత్మ సంబంధమైన లోకంలోని దేవుని పనిలో భాగమైయుంది.

భౌతిక లోకంలోని ఆయన కార్యాలను మనం వివరించలేని పరిస్థితిలో ఆత్మ సంబంధమైన ఆయన నిర్వహణలను మనం ఎలా ఎరుగగలం? దేవుడు కొన్ని కార్యాలను ఎలా, ఎందుకు చేస్తాడో కూడ మనం ఎరుగలేం. ఈ లోకాన్ని, మన జీవితాలను సహా ఎలా ఆజ్ఞాపించాలో ఆయనకు తెలుసు. ఒకవేళ దేవుడు తన విశ్వాన్ని మనకు అప్పగించితే దాన్ని ఎలా నడిపించాలో మనకు తెలియదు. దేవుడు తన శక్తిని ప్రక్కను పెట్టి, విశ్వాన్ని నిలిపివేసి, "ఇదిగో, ఇప్పటినుండి దీన్ని మీకు అప్పగిస్తున్నాను మీరే నడిపించుకొనండి" అని అంటే, తిరిగి దాన్ని నడిపించడానికి లోకంలో ఉన్న జ్ఞానమంతయు చాలదు.

ఈ మహా విశ్వమంతటిని నడిపించడానికి దేవుడు చేతనైనవాడైనప్పుడు, ఆత్మ

సంబంధమైన మన జీవితాలను నిత్య మహిమకు ఎలా నడిపించాలో ఆయనకు బాగా తెలుసు. నీవు గ్రహించలేని ఒక సంగతిని ఆయన నీ జీవితంలో జరిగించినట్టయితే, నీవు గ్రహించలేని సంగతి ఆ ఒక్కటి మాత్రమే కాదు. నీ జీవితాన్ని ఆయనకు సమర్పించు. దానితో ఏమి చేయాలో ఆయనకు బాగా తెలుసు. అవసరమయ్యింది దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యాన్ని ఎరగడం కాదు; మనకు అవసరమయ్యిందేమంటే - దేవుని చర్యలయందు విశ్వాసం.

తరువాత, ఆయన శక్తి, జ్ఞానములను నొక్కి చెప్పడానికి గాను దేవుడు యోబు దృష్టిని జంతు జాలములవైపుకు మరల్చాడు. అడవి జీవులకు వాటి సహజ ప్రేరణ, బలము, సౌందర్యము, ఆహారము అనేవాటిని అనుగ్రహించేదెవరు? “ఆడు సింహము నిమిత్తము నీవు ఎరను వేటాడెదవా?” సింహపు పిల్లలు గుహలో పొంచియుండగా, వాటి ఆకలిని తీర్చగలవా? కాకికి ఆహారము సిద్ధపరచువాడెవడు? (38:39-41). “అడవిలోని కొండమేకలు ఈను కాలము నీకు తెలియునా? లేళ్లు పిల్లలు వేయు కాలమును గ్రహింపగలవా?” లేడి పిల్లలు తమ తల్లులను విడిచిపోయి వాటి వద్దకు తిరిగి రావు. అలా వెళ్లేవరకు ఎందుకు అవి తమ తల్లుల వద్ద ఉంటాయి? (39:1-4). అడవి గాడిదను చేసి, దానిని స్వేచ్ఛగా పోనిచ్చినవాడెవడు? పగ్గము వేసి గురుపోతును నాగటిచాలులో కట్టగలవా? (39:5-12). దేవుని ప్రశ్నలను ఎదుర్కొని, నరునికి తెలిసింది ఎంత అల్పమో యోబు గ్రహింపసాగాడు.

ఆ మీదట దేవుడు తన దృష్టిని నిప్పుకోడివైపు మరల్చాడు (39:13-18). మనుషులైనా, జంతువులైనా అడుగువేసి చితకదొక్కే ఇసుక నేలమీద గుడ్లను పెట్టి నిప్పుకోడి ఎందుకలా వదిలేస్తుంది. అవి తన పిల్లలు కావన్నంత నిర్లక్ష్యంగా అది ఎందుకు ఉంది? దేవుడు దానికి జ్ఞానాన్ని ఇవ్వకపోయినా, దాని అవసరాలను సమకూరుస్తున్నాడు. దానికున్న ఒకే ఒక సామర్థ్యము అతి వేగముగల గుఱ్ఱాన్ని సయితం అది దాటిపోగలదు.

గుఱ్ఱాన్ని గూర్చి మాట్లాడుతూ, దానికి ఆ బలమును యుద్ధమునకైన సహజ ప్రేరణను యిచ్చినదెవరు? (39:19-25) అని అడిగాడు. డేగ నీ జ్ఞానముచేతనే ఎగురునా? పక్షిరాజు నీ ఆజ్ఞకు లోబడి ఆకాశవీధికెక్కునా? తన గూడు ఎత్తయిన చోటను కట్టుకొనునా? అంత ఎత్తయిన స్థలములోనుండి తన ఎరను చూడగల తీక్షణమైన దృష్టిని వాటికి ప్రసాదించినదెవరు? మృతకళేబరము లెక్కడున్నవో కనిపెట్టగల సహజ ప్రేరణను వాటికి యిచ్చినదెవరు? (39:26-30). మనం గ్రహించలేనంతగా దేవుడు ఈ జీవులకు సహజ చైతన్యాన్ని యిచ్చాడు.

ప్రశ్నించడం కొనసాగుతుండగా, ఆయన చేసిన నీటి గుఱ్ఱమును గూర్చి మాట్లాడాడు. ఎద్దువలె అది గడ్డిమేయును దాని శక్తి దాని నడుములో ఉంది. దాని యెముకలు ఇత్తడి గొట్టములవలెను దాని ప్రక్కటెముకలు ఇనుప కమ్ముమువలెను ఉన్నాయి. దేవుడు సృజించినవాటిలో అది గొప్పది. అది తామర చెట్లక్రిందను జమ్ము గడ్డి మరుగునను పండుకొనును. నదీ ప్రవాహము పొంగి పొర్లినను అది భయపడదు. ఉరియొగ్గి దాని ముక్కునకు వేసికొనిపోవడం సాధ్యం కాదు. సర్వశక్తుడుగాక, యింకా ఆలాటి జంతువును చేయగలవాడెవడు? (40:15-24).

మకరమను మరొక జంతువును గూర్చియు ఆయన యోబుతో మాట్లాడాడు. భయంకరమైన ఈ నీటి జీవిని గూర్చిన వర్ణన 41వ అధ్యాయంలో యివ్వబడింది. తక్కిన జంతువుల విషయంలో ఏలాటి విషయాలు తెలియజేయబడ్డాయో శక్తివంతమైన ఈ జీవిని గూర్చి కూడ ఆలాటి సంగతులు వివరించబడ్డాయి. ఈ మొరటు జంతువుల బలాన్ని ఊహించినప్పుడు, నరుడు తడబడక మానడు. వాటిని కలుగజేసినవాడు సమస్త శక్తికి మూలమైనవాడు. ఆ జంతువుల శక్తియే మన గ్రహింపుకు అతీతమైనప్పుడు, తప్పక వాటి సృష్టికర్త శక్తి వర్ణనాతీతమై ఉంటుంది.

"మరణద్వారములు నీకు తెరువబడెనా?" అని ఆయన యోబును అడిగాడు (38:17). మరణాంధకార ద్వారములగుండా చూచిన నరుడెవడు? అని ఆయన ప్రశ్నించాడు. యాకోబు 2:26లో మరణాన్ని గూర్చి మనం చదువగలం: "ప్రాణములేని శరీరము మృతము." జీవించడానికి ప్రాణాన్ని ప్రసాదించేవాడు దేవుడే (ప్రసంగి 12:7). మరణ సమయంలో, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల వెళ్లును. ఈ వాస్తవాలు మనకు తెలుసు, కాని ఎరగడం ఒక వంతు వాటిని గ్రహించడం మరోవంతు!

"అంతరింద్రియములలో జ్ఞానముంచిన వాడెవడు?" అని ఆయన యోబును ప్రశ్నించాడు (38:36). హృదయమునకు తెలివినిచ్చినవాడెవడు? మానవ హృదయాన్ని, మనస్సును నిజంగా ఎరుగగలవాడెవడు? సాటి మానవ హృదయం, మనస్సు, ఉద్దేశాలనే మనం నిజంగా గ్రహించలేనప్పుడు, దేవునివి మనం గ్రహించాలని ఎలా ఎదురు చూస్తాం? దేవునికి తీర్పు తీర్చడానికి యోబు పూనుకున్నాడు. ఆయన యిలా బదులిచ్చాడు: "నీవు నా న్యాయమును బొత్తిగా కొట్టివేసెదవా? నిర్దోషివని నీవు తీర్పుపొందుటకై నా మీద అపరాధము మోపెదవా?" (40:8).

"యోబూ, వీటిలో నీకేమైనను తెలుసా? నీకు తెలిసియున్నట్టయితే, యివన్నియు జరుగక మునుపే నీవు పుట్టియుంటివా? లేక భూమిమీద దీర్ఘకాలము జీవించుటచేత నీవు వీటిని నేర్చుకొంటివా?" అని దేవుడు అతనిని అడుగుతున్నాడు (38:21 చూడు).

## యోబు ఒప్పింపబడ్డాడు (42:1-6)

దేవుడు పలికినప్పుడు, ఆయన యోబు దృష్టిని ఆకర్షించాడు. తాను మాట్లాడునప్పుడు ఆలకించే మనుష్యులు దేవునికి కావాలి. సర్వశక్తునితో వాదించడం అహంభావం వికారించడమే ఔతుంది.

యోబు వినయాన్ని ప్రదర్శించాడు, కేవలం రెండు మార్లు మాత్రమే అతడు ఆయనకు జవాబు యివ్వ ప్రయత్నించాడు. "చిత్తగించుము, నేను నీచుడను, నేను నీకు ఏమని ప్రత్యుత్తర మిచ్చెదను? నా నోటిమీద నా చేతిని ఉంచికొందును. ఒక మారు మాటలాడితిని నేను మరల నోరెత్తను రెండు సారులు మాటలాడితిని ఇకను పలుకను" (40:4, 5). తరువాత అతడు యిలా అన్నాడు: "నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని" (42:2).

యోబుకు జ్ఞానోదయమైంది, అవివేకముగా పలికిన సంగతిని అతడు గ్రహించాడు: "ఆలాగున వివేచనలేనివాడనైన నేను ఏమియు నెరుగక నా బుద్ధికి మించిన సంగతులను

గూర్చి మాటలాడితిని" అని అతడు ఒప్పుకున్నాడు (42:3). "వినికిడిచేత నిన్ను గూర్చిన వార్త నేను వింటిని అయితే ఇప్పుడు నేను కన్నులార నిన్ను చూచుచున్నాను" (42:5).

యోబు తన్నుతాను కూడ చూచుకున్నాడు. యెషయా 6:5లోని యెషయాలా, అతడు దేవుని వీక్షించినప్పుడు యోబు తన్నుతాను చూచుకున్నాడు. "నేను నీచుడను" (40:4); "కావున నన్ను నేను అసహ్యించుకొని, ధూళిలోను, బూడిదెలోను పడి పశ్చాత్తాప పడుచున్నాను" (42:6) అని అతడన్నాడు.

## ముగింపు

ఇంతకు పూర్వమే యోబు మంచివాడైనప్పటికీ ఇంకా ఉత్తముడు కాదగినంత మంచితనం పొందాలి. యోబు ఉత్తమునిగా అతడు పడిన శ్రమలు తీర్చిదిద్దాయి. వాటివల్ల అతని స్వభావంలో బహు గొప్ప మార్పు జరుగుతుంది. యోబుకు న్యాయం తీర్చబడింది.

యోబు యొక్క ముగ్గురు స్నేహితులు ఆయనకు యిష్టులుగా లేరు. ఎందుకంటే వారు నిజంగా ఆయనకు ప్రతినిధులుగా లేరు (42:7). వారి పాపముల పట్ల బలులు చేయాలని, యోబు వారికొరకు ప్రార్థించునని ఆయన తెలిపాడు (42:8). దేవుడు వారికి తెలిపినట్లు వారు చేశారు. "యెహోవా వారి పక్షమున యోబును అంగీకరించెను" (42:9).

దేవుడు యోబుతో పలికిన మాటలను తీవ్రంగా ఆలోచించే ఎవడైనా, దేవుని శక్తియొక్క రుజువులచేత ఒప్పింపబడతాడు. వేల సంవత్సరాలకు ముందుగా అది వ్రాయబడినదైనా, దేవుని గూర్చిన రుజువుతో కూడిన యిది నిలిచియుంది. సృష్టియందు దేవుడు నేటికి పలుకుతున్నాడు. సృష్టించిన ఆయన శక్తియు, బలమును ప్రతి స్థలమందును ప్రత్యక్షమైయుంది. మారుతున్న రుతువులు, వికసించు పుష్పములు, జంతువులు, క్రిమి కీటక జీవులు సహా ఆయన జ్ఞానమునకు రుజువులుగా నిలిచాయి. రుజువునిచ్చే ప్రణాళిక యోబు కాలంనుండి నేటివరకును ఒప్పించేదిగా నిలిచియుంది. తన్ను ఒప్పించిన దేవుని శక్తి యింకను నిలిచియుంది.